


అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -322 శుక్రవారం 27 మార్చి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# మరో ఘోరం

## 14 మంది సజీవదహనం

### మార్కాపురంలో టిప్పర్ లారీని ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు





- మరో 20 మందికి గాయాలు
- హైదరాబాద్ నుంచి పామూరు వెళ్తుండగా ఘటన
- బస్సు డీజిల్ ట్యాంక్ పేలడంతో చెలరేగిన మంటలు
- ఏపీ బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి..
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు,
- గాయపడిన వారికి రూ.50వేలు పరిహారం
- ప్రమాదంపై సీఎం చంద్రబాబు సీఎం రేవంత్ విచారం.



**మార్కాపురంల్ల,మార్చి26 (జర్నలిస్ట్ వార్త):** మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. **మిగతా 2లో...**

### నేడు రాష్ట్రాలతో సిఎంలతో

# ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

### పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాల కు వివరించే ఛాన్స్



**న్యూఢిలీమార్చి26 (జర్నలిస్ట్ వార్త):** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను **మిగతా 2లో...**

# చర్చలంటూనే దాడులు

- బట్టబయలైన ట్రంప్ కుట్రం 0ఇరాన్ నేవీ చీఫ్ మృతి
- హోర్ముజ్ గుండా వెళ్లే నౌకలపై ఇరాన్ టోల్ ఫీజు ?
- మిత్ర దేశాల నౌకలకు అనుమతి
- సీరియస్‌గా ఆలోచించాలంటూ ట్రంప్ హెచ్చరికలు


2లో.

### స్పీకర్ ట్రైబ్యునల్, ఇద్దరు ఎమ్మెల్యేలకు

# తెలంగాణ హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్ల,మార్చి 26 ,ప్రజావినికిడి,** తెలంగాణ స్పీకర్ ట్రైబ్యునల్‌కు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల అనర్హత విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలో స్పీకర్ ట్రైబ్యునల్‌తో పాటు **మిగతా 2లో...**

# అసెంబ్లీని నడపలేక క్రీడాపోటీల ఎత్తుగడ : కేటీఆర్


2లో.

# ప్రపంచంలో మోస్ట్ పాపులర్ నేతగా ప్రధాని మోదీ...


2లో.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

### సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు..

- అంతా ఒకే గొడుగు కిందకు
- ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం
- ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మార్చి26 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ **మిగతా 3లో...**

### విద్య వైద్యానికి

# మరిన్ని నిధులు

- వాటికి అవసరమైన ఫండ్ కేటాయిస్తాం
- విద్య, వైద్య రంగాలపై సీఎం రేవంత్‌రెడ్డి
- ఎన్ఆర్ఐ డాక్టర్ల సేవలను వినియోగించుకుంటాం -అందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్
- బోధనాస్పత్రుల్లో పని చేసే వైద్యులకు ప్రోత్సాహకాలు
- పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించటమే ధ్యేయం
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ముఖ్యమంత్రి సమాధానం


2లో.


2లో.

# సర్కారీ బడుల్లో చేపల కూర..

### రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

- ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో చేపల కూర
- విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తిలాపియా చేపల పెంపకం
- ఈ చేపలో ఒకే ముల్లు ఉండటంతో పిల్లలకు సురక్షితం
- అసెంబ్లీలో మంత్రి వాకిటి శ్రీహరి కీలక ప్రకటన

# చర్చలంటూనే దాడులు

**టెహ్రాన్, న్యూఢిల్లీ,మార్చి 26 ,ప్రజావినికిడి,**
ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఐదు రోజులపాటు దాడులను వాయుదా వేస్తున్నామంటూ ట్రంప్ చేసిన ప్రకటన కుట్రపూరితమని తెలిపోయింది. ఆ ప్రకటన అనంతరం కూడా ఇరాన్‌పై దాడులు కొనసాగాయి. ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో గురువారం ఆ దేశ నేవీ చీఫ్ అలీరేజా మృతి చెందారు. ఇరాన్ సెంట్రల్ సిటీ ఇష్ఫాన్ సహా ఇరాన్ వ్యాప్తంగా విస్తృతంగా దాడులు జరిపినట్టు ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. అనేక ప్రాంతాల్లో ఇరాన్ మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపినట్టు మిలటరీ ప్రకటన వెలువడింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు రవాణాకు అత్యంత కీలకమైనదిగా భావించే హార్ముజ్ జలసంధి మార్గంలో సాగే నౌకలకు టోల్ ఫీజు విధించే అంశంపై ఇరాన్ పార్లమెంట్ కసరత్తు చేస్తోంది.ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌కి అత్యంత సన్నిహితమైన ది ఫార్స్, తస్నిమ్ వార్తా సంస్థలు ఈ మేరకు కథనాలు ఇచ్చాయి. "ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, నియంత్రణను, పర్యవేక్షణ ను అధికారికంగా ప్రకటించేందుకు ఒక ప్రణాళికను అనుసరించాలని ఇరాన్ పార్లమెంట్ భావిస్తోంది. అదే సమయంలో ఫీజు వసూలు చేయడం ద్వారా కొంతమేర ఆదాయం కూడా సృష్టించుకోవాలని యోచిస్తోంది." అని పార్లమెంట్ సభ్యుడు మహ్మద్‌రెజా కౌచిని ఉటంకిస్తూ ఈ వార్తా సంస్థలు తెలిపాయి. "ఇది చాలా సర్వసాధారణం, ఇతర కారిడార్ల గుండా సాగేటప్పుడు చెల్లించే రవాణా ఫీజు మాదిరిగానే ఇక్కడ కూడా చెల్లించాల్సి ఉంటుంది. హార్ముజ్ జలసంధి కూడా ఒక కారిడారే." అని ఆ ఎంపీ వ్యాఖ్యానించారు. ఆ మార్గానికి భద్రతను మేం కల్పిస్తున్నపుడు నౌకలు, చమురు ట్యాంకర్లు అటువంటి ఫీజులు చెల్లించడం కూడా సాధారణమేనని ఆయన వ్యాఖ్యానించారు.

**నేవీ చీఫ్‌ను చంపేశాం : ఇజ్రాయిల్**
ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ నావికాదళ కమాండర్ అలీరెజా తంగ్సిరిని హత్య చేశామని ఇజ్రాయిల్ ప్రకటించింది. గతరాత్రి జరిగిన వైమానిక దాడుల్లో తంగ్సిరితో సహా ఇతర సీనియర్ నావికా కమాండర్లు మరణించినట్టు ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ తెలిపారు. కాగా ఈ వార్తను ఇరాన్ వెంటనే ధ్రువీకరించలేదు.

**ఇరాన్‌కు డ్రోన్లు డవార్తలు అబద్ధం : రష్యా**
ఇరాన్‌కు రష్యా డ్రోన్లు పంపుతోందంటూ వచ్చిన వార్తలను క్రెమ్లిన్ ఖండించింది. ఫైనాన్షియల్ టైమ్స్‌లో వచ్చిన ఆ వార్తలు అసత్యాలని పేర్కొంది. "మీడియాలో అనేక అబద్ధాలు ప్రచారమవుతున్నాయి. వాటిపై దృష్టి పెట్టకండి." అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. టెహ్రాన్‌కు డ్రోన్లు పంపించే క్రమంలో రష్యా ఉందని, మార్చి నెలాఖరు నాటికి అది పూర్తవుతుందని పశ్చిమ దేశాల ఇంటెలిజెన్స్ అధికారులను ఉటంకిస్తూ ఫైనాన్షియల్ టైమ్స్ ఒక వార్తా కథనాన్ని ప్రచురించింది.

**పరోక్ష చర్చలు జరుగుతున్నాయన్న పాక్**
యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా, ఇరాన్ మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దర్ ధృవీకరించారు. ఈ 'శాంతి చర్చలు' గురించి వస్తున్న వదంతులన్నీ అనవసరమైనవని ఆయన వ్యాఖ్యానించారు. పాక్ మధ్యవర్తిత్వంతో ఈ చర్చల ప్రక్రియ సాగుతోందని తెలిపారు. టర్కీ, ఈజిప్ట్ వంటి దేశాలు ఇందుకు మద్దతునిస్తున్నాయన్నారు.

**చర్చల్లేవు.. అమెరికా ప్లాన్‌ను సమీక్షిస్తున్నామన్న ఇరాన్**
అమెరికాతో చర్చలు లేదా సంప్రదింపులు జరగడం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి స్పష్టం చేశారు. అయితే మధ్యవర్తుల ద్వారా పలు సందేశాల మార్పిడి జరుగుతోందన్నారు. ఇరాన్ ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని మమ్మల్ని వేడుకుంటోందని ట్రంప్ ప్రచారం చేసుకుంటుండగా అరగ్చి వాటిని కొట్టేపారేశారు. అందుకు భిన్నంగా అమెరికా ప్రతిపాదనను సమీక్షిస్తున్నామని మాత్రమే చెప్పారు. ప్రస్తుతానికి చర్చలు జరిపే ఆలోచన లేదన్నారు. 'మా వైఖరులను తెలియజేయడం లేదా అవసరమైన మేరకు హెచ్చరికలు జారీ చేసే సందేశాలే మధ్యవర్తుల ద్వారా సాగుతున్నాయని, వాటిని చర్చలు అని పిలవరాదని ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు.

# మరో ఘోరం

**మొదటిపేజీ తరువాయి**
గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.

మార్కాపురం సమీపంలో రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు. టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉన్నతాధికారు లను మంత్రి అదేశించారు. ఈ ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందగానే.. హుటాహుటిన విజయవాడ నుంచి రాయవరానికి హోం మంత్రి అనిత బయలుదేరారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఈ సందర్భంగా మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ ప్రమాద ఘటన కారణంగా చేపట్టిన సహాయక చర్యలను మంత్రి అనిత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. రాయవరం వద్ద ప్రమాద ఘటనలో మృతుల ఆత్మలకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కటుంబాలకు అండగా ఉంటామన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు సేకరించి.. వాటిని వారి బంధువులకు తెలియపర్చాలని మార్కాపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలంటూ బస్సు డ్రైవర్లకు స్పష్టం చేశారు. బస్సుల్లో ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చేలా చూడాలని వారిని మంత్రి సవిత కోరారు.

సజీవ దహనం ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ఘటనాస్థలిలో బాధితులకు సహాయ చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి సూచించారు. ఈ ప్రమాద ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి గొట్టిపాటికి అధికారులు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బస్సులో ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన తన సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

# విద్య వైద్యానికి మరిన్ని నిధులు

**హైదరాబాద్‌,మార్చి26 (జర్నలిస్ట్ వార్త):**
విద్య, వైద్య రంగాలకు కేటాయించే నిధుల్లో కోత విధించే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వాటికి చాలినంత ఫండ్ కేటాయిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలో వైద్య విద్యనభ్యసించి విదేశాల్లో స్థిరపడిన ప్రముఖ వైద్యులుడ ఇక్కడకు వచ్చినప్పుడు ప్రభుత్వ దవాఖానాలు, బోధనాసుపత్రుల్లో వారి సేవలను వినియోగిం చుకునేలా ప్రణాళికలను రూపొందిస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నేత తన్నీరు హరీశ్‌రావు, ఆ పార్టీ సభ్యుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌డ ఆరోగ్యశ్రీ బకాయిల అంశాన్ని లేవనెత్తారు. వారి ప్రశ్నలకు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానమిచ్చారు. ఈ దశలో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకునిడ వైద్యారోగ్య శాఖలో ప్రభుత్వం చేపడుతున్న పలు సంస్కరణలను సోదాహరణంగా వివరించారు. రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు వర్తించే విధంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని ఇటీవలే ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. ఏదైనా కారణం చేత కుటుంబ పెద్ద చనిపోతే ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా ఉంటుందనే ధీమాను ఆ పథకం కల్పిస్తుందని వివరించారు. రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లో ఆరోగ్యశ్రీని అమలు చేసి, అక్కడి వైద్యులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందజేస్తామని తెలిపారు. ఆస్పత్రుల నిర్వహణ, వైద్య సేవల



పర్యవేక్షణడ ఈ రెండింటి బాధ్యతలను ఒక్కరికే కాకుండా వేర్వేరు విభాగాలుగా మారుస్తామని చెప్పారు. వైద్యులను కేవలం వైద్య సేవలకే పరిమితం చేస్తామని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఎల్‌వోసీ అనే విధానం కేవలం నిమ్స్‌కే పరిమితమైందని గుర్తు చేశారు. దాన్ని అన్ని బోధనాసుపత్రులతోపాటు సనత్‌నగర్, అల్వాల్ తదితర ప్రాంతాల్లోని టిమ్స్‌లకు కూడా వర్తింపజేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ వైద్య రంగంలో త్వరలో మరో పది వేల పడకలను అందుబాటులోకి తెస్తామని సీఎం చెప్పారు. తద్వారా పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తామని హామీనిచ్చారు. ఆరోగ్యశ్రీకి సంబంధించి గత బీఆర్ఎస్ హయాంలో కేటాయించిన నిధులను, ప్రస్తుత పరిస్థితితో పోల్చి సీఎం ఏకరువు పెట్టారు. గతంలో ఆ పథకానికి ప్రతినెలా రూ.52 కోట్లను ఖర్చు చేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.89 కోట్లను ఖర్చు చేస్తున్నామని వివరించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఆరోగ్య శ్రీ కింద మొత్తం రూ.2,408.51 కోట్లను ఖర్చు చేశామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి ఆ పథకం బకాయిలు రూ.600 లక్షలు పేరుకు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి ఆ బకాయిలు రూ.727 కోట్లకు చేరాయని, అంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పడ్డ బకాయిలు కేవలం రూ.127 కోట్లేనని స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు సుమారుగా రూ.496 కోట్లు, ప్రయివేటుకు రూ.231 కోట్లు చెల్లించాల్సి ఉందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతినెలా రూ.102 కోట్ల విలువైన వైద్యసేవలందిస్తే, ఇప్పుడు రూ.184 కోట్ల సేవలందుతున్నాయని చెప్పుకొచ్చారు.

ఆ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచిన తర్వాత వైద్యసేవలు రెట్టింపయ్యాయని వ్యాఖ్యానించారు. గతానికి భిన్నంగా తాము సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించి పూర్తి పారదర్శకంగా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చి, పేదలను ఆదుకుంటున్నామని తెలిపారు. 2023 డిసెంబరు 7 నుంచి ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.2046 కోట్ల ఆర్థిక సాయం చేశామని వివరించారు. పేదల వైద్యానికి ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా మొత్తం రూ.4,500 కోట్లను ఖర్చు చేశామని వెల్లడించారు. రానున్న రోజుల్లో వైద్యారోగ్యశాఖలో మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చి, పేదలకు మరింత నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

**మొదటిపేజీ తరువాయి**
వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హార్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ప్రపంచంలో మోస్ట్ పాప్యులర్ నేతగా ప్రధాని మోదీ...

**న్యూఢిల్లీ,మార్చి26 (జర్నలిస్ట్ వార్త):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మరోసారి నిలిచారు. అమెరికాకు చెందిన ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించిన సర్వేలో ఆయన 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. మార్చి 2 నుంచి 8వ తేదీ మధ్య ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ఫలితాలను బీజేపీ నేతలు స్వాగతిస్తూ, ప్రధానిపై ప్రశంసలు కురిపించారు.

ఈ విషయంపై ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య స్పందిస్తూ, "ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే ఉత్తమ నేత. ఇప్పుడు ప్రధానిగా ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా కొనసాగుతున్నారు. కేవలం సర్వేల ఆధారంగానే కాకుండా, ఆయన జీవితాంతం చేసిన సేవ వల్లే ఈ గుర్తింపు లభించింది" అని అన్నారు.యూపీ మంత్రి డానిష్ ఆజాద్ అన్సారీ మాట్లాడుతూ, "మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను అందుకుంది. ప్రపంచ పురోగతిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని నిరూపించాం. ఆయన నాయకత్వం వల్లే ప్రపంచ దేశాలతో మన సంబంధాలు బలపడ్డాయి" అని వివరించారు. ఇదే అభిప్రాయాన్ని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్, మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ కూడా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ నాయకుడని, ఆయన పనితీరు దేశానికి గర్వకారణమని వారు కొనియాడారు. ఈ ఘనత సాధించినందుకు ప్రధాని మోదీకి దేశం తరఫున అభినందనలు తెలిపారు.

# అసెంబ్లీని నడపలేక క్రీడాపోటీల ఎత్తుగడ : కేటీఆర్

**హైదరాబాద్‌,మార్చి26 (జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడుతూ, సభలో కీలకమైన అంశాలపై చర్చను పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ఆటల పోటీలకు తెరతీస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ వంటి కీలక పద్దులపై చర్చలు

కొనసాగుతుండగా ఆటల పోటీలు ఎందుకని ప్రశ్నించారు.ఇదే అంశాన్ని తాను అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని, కానీ ఆయన వద్ద సమాధానం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కీలకమైన అంశాలపై చర్చలు జరగాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు మైదానాలలో ఆటలు ఆడుతుంటే ప్రజలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహించాలని నిర్ణయించిందని, కీలక అంశాలపై చర్చ సమయంలో ఇది సరికాదని అభిప్రాయపడ్డారు.అసెంబ్లీ సమావేశాలను ఆటలపోటీల వంటి కార్యక్రమాల పేరుతో వృథా చేయడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దులపై చర్చకు సమయం కేటాయించకుండా సభా సమయాన్ని క్రీడలకు కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## స్పీకర్ ట్రైబ్యునల్, ఇద్దరు ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**
అనర్హత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్ కుమార్‌కు కూడా నోటీసులు జారీ చేసింది.పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్యేలపై సభాపతి ట్రైబ్యునల్ చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వారు బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ లోకి మారారని కోర్టుకు తెలిపారు.అయినప్పటికీ స్పీకర్ చర్యలు తీసుకోలేదని అన్నారు. స్పీకర్ ట్రైబ్యునల్ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే పార్టీ మారిన ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

# సర్కారీ బడుల్లో ఇక చేపల కూర.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాదమార్చి26 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక తీపి కబురు అందించింది. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో పాటు పౌష్టికాహారం అందిస్తుండగా, ఇకపై ఆ మెనూలో చేపల కూరను కూడా చేర్చనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అసెంబ్లీలో వెల్లడించారు.సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రకటన చేశారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. "మధ్యాహ్న భోజన పథకంలో చేపల కూరను అందిస్తాం. ఈ అంశంపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చించాం" అని ఆయన వివరించారు.పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా 'తిలాపియా' అనే జాతి చేపలను పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. "ఈ చేపకు మధ్యలో ఒక్కటే వెన్నుముల్లు ఉంటుంది. కాబట్టి పిల్లలు ఎలాంటి ఇబ్బంది లేకుండా తినవచ్చు. వీటిని ప్రత్యేకంగా పెంచి విద్యార్థులకు అందిస్తాం" అని శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందని, గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఆయన గుర్తుచేశారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడంతో పాటు, గ్రామస్థాయిలో క్రీడలను బలోపేతం చేసేందుకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని మంత్రి తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి : సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు



**ఎల్కతుర్తి/మార్చి 26 జర్నలిస్ట్ వార్త**

మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టారు. బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గేదెలకు, నాలుగు నెలలు నిండిన దూడలకు టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి రాకుండా నివారణ చర్యల్లో భాగంగా ఈ టీకాలు నిర్వహించినట్లు సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో వ్యాధులు వ్యాప్తి చెందకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని, సమయానికి టీకాలు వేయించడం ద్వారా నష్టాలను నివారించవచ్చని సూచించారు. గ్రామంలోని పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ గేదెలు, దూడలకు టీకాలు వేయించుకున్నారు.మొత్తం దాదాపు 200 పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు వెటర్నరీ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఎస్ .ఆర్ .యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులచే గ్రామములో క్షేత్ర పరిశోధన....



**ఎల్కతుర్తి/మార్చి 28(జర్నలిస్ట్ వార్త)** ఎల్కతుర్తి మండలము సూరారం లో గ్రామములోబుధవారం రోజున గ్రామీణ కృషి వ్యవస్థీకృతం చేయుటకోసం ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు క్షేత్రస్థాయిలో అనుభవం పెంపొందించడానికి గ్రామం లో మార్చి 25 న విద్యా సంవత్సరంలో భాగంగా 'గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యవస్థీకృతం చేయబడిందనీ హెచ్ ఓ డి మోహన కీర్తి డా లాల్ సింగ్ రాథోడ్ అన్నారు విద్యార్థులు రైతులతో మమేకమై పిల్లల తో కలిసి భాగస్వాములుఅయి గ్రామీణ అంచనా కార్యక్రమంలో పాల్గొన్నారుఅని గ్రామంలో భూమి ఆధారంగా రైతుల పండిస్తున్న పంటలు నీటి సౌకర్యం పలు రకాలు, మొబిలిటీ మ్యాప్, ద్వారా మొబలిజేషన్ రేఖాచిత్రం, ద్వారా వివరించబడ్డాయి.అని అన్నారు ఎస్ఆర్ ఫ్యాకల్టీ డా :లాల్ సింగ్ రాథోడ్ హెచ్ ఓ డి మోహన కీర్తి, శ్రీకర్ రెడ్డి,తో పాటు విద్యార్థులు ఎన్. హరీశ్వర్ రావు, టి. మనీష్ రెడ్డి, డి. కళ్యాణ్, శ్రీ సాయి విష్ణు, అబ్దుల్ సాదిక్, రమీజ్, అజయ్ రాథోడ్ రెడ్డి, డాక్టర్ శ్రీను సుబ్బారెడ్డి, సాయి కృష్ణారెడ్డి, గ్రామ రైతులు జి. రాజేష్ , జి. శరబయ్య , ఎం. సమ్మి రెడ్డి , ఎం. రాజి రెడ్డి , ఆది రెడ్డి రాజి రెడ్డి , వి.క్రాంతి , వి. రాజు , కరుణాకర్ రెడ్డి . పంచాయతీ కార్యదర్శి హరిత సర్పంచ్ భగవాన్ రెడ్డి , ఆదర్శ రైతు తోకల ఆది రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చిన్నారుల విద్యా ప్రయాణంలో తొలి అడుగు

## విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే







**సత్తుపల్లి/మార్చి 26 (జర్నలిస్ట్ వార్త):**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రేమ, ప్రోత్సాహం, సహనం మరియు సహకారమే పునాదులని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. గురువారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో అప్పర్ కిండర్ గార్డెన్ పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

ప్రీ-ప్రైమరీ విద్యను విజయవంతంగా పూర్తి చేసుకున్న చిన్నారులు, ప్రాథమిక విద్య అనే తదుపరి దశలోకి ఉత్సాహంగా అడుగుపెట్టారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ప్రతి చిన్నారికి ప్రిన్సిపల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. వారి చిరునవ్వులు, ఉత్సాహం పాఠశాల ప్రాంగణంలో పండగ వాతావరణాన్ని నింపాయి. మొదటిసారి పాఠశాలకు వచ్చినప్పుడు కన్నీళ్లతో అడుగుపెట్టిన చిన్నారులు, నేడు ఎంతో ఆత్మవిశ్వాసంతో పట్టాలు అందుకోవడం గర్వకారణం. వీరు కేవలం అక్షరాలు, అంకెలే కాకుండా క్రమశిక్షణ, మంచి అలవాట్లను కూడా అందిపుచ్చుకున్నారు. పసుపులేటి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ గురువుల కృషి. తల్లిదండ్రుల సహకారం

చిన్నారులను ఎంతో ఓపికతో తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా యాజమాన్యం అభినందించింది. తల్లిదండ్రుల సహకారం లేనిదే విద్యార్థుల వికాసం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు నరుకుళ్ల సత్యనారాయణ, అవినాష్, ఉపాధ్యాయులు కోకిల, జయలక్ష్మి పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశ క్షేమం కోసం సేవకులు ప్రార్థించాలి

### బిషప్ ఎం.డి. సుదర్శన్ పిలుపు



**ఏన్కూరు/మార్చి 26 (జర్నలిస్ట్ వార్త):**

ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ క్షేమంగా ఉండాలని క్రైస్తవ సేవకులు నిరంతరం ప్రార్థనలు చేయాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం.డి. సుదర్శన్ అన్నారు. ఏన్కూరు మండలం జయలక్ష్మీపురం గ్రామంలోని పెనూయేలు ప్రార్థన మందిరంలో టీసీసీ సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశం గురువారం ఘనంగా జరిగింది. టీసీసీ రాష్ట్ర కన్వీనర్ యం. నిరీక్షణ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బిషప్ సుదర్శన్ ముఖ్య అతిథిగా హాజరై దైవ సందేశాన్ని అందించారు.

బిషప్ సుదర్శన్ దేవుని వాక్యాన్ని బోధిస్తూ, సేవకులు సమాజంలో శాంతిని నెలకొల్పే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. అనంతరం దేశ క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. రాష్ట్ర సలహాదారులు సుశీశ్వరావు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, మరింత భక్తితో, పట్టుదలతో ప్రార్థనలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీసీసీ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొని దేశ శాంతి కోసం గళమెత్తారు. ఈ సదస్సులో టీసీసీ జిల్లా నాయకులు యమ్. వెంకటేశ్వరరావు, జి. బాబురావు, నియోజకవర్గ అధ్యక్షులు జి. డేవిడ్ పాల్, తల్లాడ మండల అధ్యక్షుడు కె. ఇజ్రాయిల్, కల్లూరు మండల అధ్యక్షుడు ఎం. ఇసాక్, ఏన్కూరు మండల అధ్యక్షులు, కల్లూరు డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఏ. రాహేలు, పెనుబల్లి మహిళా అధ్యక్షురాలు రాధారాణి, ఏన్కూరు మండల మహిళా అధ్యక్షురాలు ఎం. కవితమ్మ మరియు భారీ సంఖ్యలో సేవకులు పాల్గొన్నారు.

# మార్చి 29న పల్లె పల్లెనా తెలుగుజెండా పండుగ

### : డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పిలుపు




**ఖమ్మం, మార్చి 26(జర్నలిస్ట్ వార్త):**

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, పేదల పెన్నిధి నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని (మార్చి 29) పురస్కరించుకొని, ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామంలో జెండా పండుగను కన్నుల పండుగగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. చారిత్రక నేపథ్యం: 1982 మార్చి 29న అన్న నందమూరి తారకరామారావు గారు తెలుగువారి ఆత్మగౌరవం కోసం, పేదలు, రైతుల సంక్షేమం కోసం పార్టీని స్థాపించారని రామనాథం గుర్తుచేశారు. సంక్షేమ పథకాల వారధి: పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చి, ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పార్టీ టీడీపీ అని కొనియాడారు. కార్యాచరణ: ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ జెండాను ఎగురవేసి, పండుగ వాతావరణంలో వేడుకలు జరపాలని ఇన్చార్జులకు, నాయకులకు సూచించారు. అభివృద్ధికి మారుపేరు. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ సిద్ధాంతాలను, చేసిన అభివృద్ధిని గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలి. డాక్టర్ వాసిరెడ్డి రామనాథంఈ సన్నాహక సమావేశంలో టీడీపీ నాయకులు కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, చింతనిప్పు నాగేశ్వరరావు, కన్నేటి పృథ్వి, నాగండ్ల లక్ష్మణ్, గుండెపిన్ని నాగేశ్వరరావు, రవీందర్, కర్నాటి సీతారాములు, మురళి, బోడేపూడి రవి, కృష్ణమాచారి, యల్లంకి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వికాసంలో వార్డు సభ్యులదే కీలక పాత్ర

### తహశీల్దార్ టి. కరుణాకర్ రెడ్డి



**తల్లాడ/మార్చి 26 (జర్నలిస్ట్ వార్త):**

నందంగా ఎన్నికైన వార్డు సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తల్లాడ తహశీల్దార్ టి. కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. తల్లాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిధుల సద్వినియోగం: ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను నిబంధనల ప్రకారం, అభివృద్ధి పనులకు సక్రమంగా వినియోగించుకోవడంలో వార్డు సభ్యులు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పారిశుధ్యంపై దృష్టి: గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు జరిగేలా వార్డు సభ్యులు పర్యవేక్షించాలని కోరారు. వేసవి కార్యాచరణ: ఎండలు ముదురుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పాలనలో వార్డు సభ్యులు వెన్నెముక వంటి వారు. వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, పరిష్కరించడం ద్వారా ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చు

ఈ కార్యక్రమంలో. టి. కరుణాకర్ రెడ్డి, తహశీల్దార్ ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు, ఎంపీవో ఏనుగు సురేష్ బాబు, ప్రత్యేక శిక్షకులు జొన్నలగడ్డ పరశురాం, స్థానిక పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, మండల పరిషత్ సిబ్బంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

**మొదటిపేజీ తరువాయి**


( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్– డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్

పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యుటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ పక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు.

## మండల ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ పోతారబోయిన స్రవంతి రాజు

**ఎల్కతుర్తి/మార్చి 27 (జర్నలిస్ట్ వార్త):**



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్కతుర్తి మండల ప్రజలకు, ముఖ్యంగా ఆరేపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్ పోతారబోయిన స్రవంతి రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. లోకకల్యాణం కోసం అవతరించిన శ్రీరామచంద్రుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సుఖశాంతులతో వర్ధిల్లాలి: మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, శ్రీరాముని దయతో ప్రతి ఇంటా శుభాలు కలగాలని కోరుకున్నారు.

రాబోయే రోజుల్లో వాతావరణం అనుకూలించి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుపక్షాదులు (గొడ్డు గోదా) క్షేమంగా ఉండాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో ఉంటూ, పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దుకోవాలని, సమాజ హితం కోరే మంచి మనసుతో ముందుకు సాగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ధర్మానికి మారుపేరుగా నిలిచిన శ్రీరాముని ఆదర్శాలను మనం అనుసరించాలి. ఈ పవిత్ర పండుగ మన అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నానానితెలిపారు.

## రాజకీయ పార్టీలకు అతీతంగా మార్చి 30న జరిగే
# అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

**ఖమ్మం/మార్చి 26( జర్నలిస్ట్ వార్త);**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర చైర్మన్ ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ సంఘాలలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున హాజరై మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250



చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు . కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . ఉద్యమకారుల గుర్తింపు కమిటీని వేసి హామీలను నెరవేరుస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా ఎటువంటి కదలిక లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును పదివేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని ఉద్యమ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , లింగన బోయిన సతీష్ , నేలవెల్లి వెంకటేశ్వర రావు , భూక్య శ్రీనివాస్ నాయక్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు రెడ్డె బోయిన వరలక్ష్మి , మీగడ రామారావు , కొట్టే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

## పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చే శక్తిని కలిగి ఉంటాయి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నర్సంపేట/మార్చి 26 (జర్నలిస్ట్ వార్త):**

విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, గ్రంథాలయాల్లోని విభిన్న అంశాల పుస్తకాలను చదివి తమ జ్ఞానాన్ని, ఆలోచనా శక్తిని విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్ (పఠన గది) ను గురువారం ఆమె ప్రారంభించారు.

అనంతరం గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల పుస్తకాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనిత మురళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ ప్రసంగించారు.

**కలెక్టర్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

పఠన అలవాటు: విద్యార్థుల్లో చదివే అలవాటును పెంపొందించేందుకు గ్రంథాలయాలు ఎంతో





దోహదపడతాయని, ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని పఠనానికి కేటాయించాలని సూచించారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వ గదులు మాత్రమే కావని, అవి విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసే మార్గదర్శక కేంద్రాలని పేర్కొన్నారు.ప్రభుత్వం మరియు పంచాయతీ కల్పిస్తున్న ఇటువంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

జ్ఞానమే ఆయుధం. పుస్తక పఠనం ద్వారా పొందే జ్ఞానం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది.

డాక్టర్ సత్య శారద, జిల్లా కలెక్టర్

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగా నాయుడు, మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, తహసీల్దార్ అబిడ్ అలీ, మండల అభివృద్ధి అధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మార్చి 29న 6వ తరగతి ప్రవేశ పరీక్ష.

### -ప్రిన్సిపాల్ అశోక్ కుమార్.

**బయ్యారం/,మార్చి 26.(జర్నలిస్ట్ వార్త)**


బయ్యారం మండలపరిధిలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ల్లో 6వ తరగతి లో ప్రవేశ పరీక్ష మార్చి 29న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలులో ఆదివారం జరుగుతుందని ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ గురువారం తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్స్ వెబ్ సైట్ లో పొందవచ్చని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వెబ్ సైట్ లో హాల్ టికెట్స్ ముందుగానే ప్రింట్ తీసుకొని పరీక్షా కేంద్రాలకు హాజరవ్వాలని విద్యార్థులకు సూచించారు.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నియోజకవర్గ నాయకులు.

**బయ్యారం/,మార్చి 26.(జర్నలిస్ట్ వార్త)**

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి,కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబుతో కలిసి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహశబరిష్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసీ శాలువాతో ఘనంగా సత్కారించినట్లు కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బయ్యారం,గార్ల మండలంలోని పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంతా కలెక్టర్ ను కలిసినట్లు తెలిపారు.



## పిడిఎస్ యు. ఆధ్వర్యంలో కళాశాలల బంద్ జయప్రదం

### పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్

**నర్సంపేట మార్చి 26 (జర్నలిస్టు వార్త)**

ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు. ఆధ్వర్యంలో గురువారం రోజు జరిగిన కళాశాలల బంద్ జయప్రదం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల బందులో భాగంగా విద్యార్థులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.





ఈ కార్యక్రమానికి ఉద్దేశించి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇస్తామని చెప్పింది. విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేర్చారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తుంది అయినా నేటికి పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయడం లేదు అన్నారు. దాదాపు పదివేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పేద విద్యార్థులకు ఇవ్వవలసి ఉంది. ఇప్పటివరకు పెట్టిన బడ్జెట్ లలో విద్యారంగానికి అతి స్వల్ప నిధులు కేటాయించరూ. ఇటీవలే మార్చి 20వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ లో కూడా కేవలం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 8.2% నిధులు మాత్రమే కేటాయించరు నిధుల లేమితో విద్యార్థులకు సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు రావడం లేదు. ప్రభుత్వ విద్యా సంస్థలన్నీ సమస్యల వలయంలో చిక్కుకుంటున్నాయి. మరోవైపు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో చదివే విద్యార్థులకు 218 కోట్ల పెండింగ్ ఇవ్వవలసి ఉంది.

పెండింగ్లో ఉన్న ఈ నిధులను విడుదల చేయాలని పిడిఎస్ యు . గతంలో అనేక పోరాటాలు నిర్వహించి. చలో అసెంబ్లీ మంత్రుల క్వార్టర్స్ ముట్టడి చేసము. 2025 జూలై మొదటి వారంలో 72 గంటల విద్యాసంస్థల బంద్ చేసము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి చేసి అక్రమ కేసులు ఇబ్బందాలను సైతం ఎదుర్కొనామ్. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఇవ్వవలసిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యు . ఆధ్వర్యంలో 26న కళాశాలల బంద్ జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చంద్రబోస్, ఉషా కిరణ్, సందీప్, శ్రీకాంత్, అనిల్ షఫీ నా, పూజ, అభినయ, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండల ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు.

**బయ్యారం/,మార్చి 26.(జర్నలిస్ట్ వార్త)**

బయ్యారం మండల ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకురాలు కల్పన సునీల్ నాయక్. సీతారాముల అనుగ్రహంతో ఈ నవమి మీ ఇళ్లల్లో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు,నిండు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాములవారి కళ్యాణోత్సవంతో శ్రీ రామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా శ్రీరాముని ఆదర్శాలు,ధర్మం,కరుణను అనుసరిస్తూ సమాజంలో శాంతి, సమగ్రతను పెంపొందించాలని కల్పన సునీల్ నాయక్ ఆకాంక్షించారు.



## దివ్యాంగురాలి పండ్ల దుకాణంపై దౌర్జన్యం తగదు

### ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్.





**వేంసూరు/మార్చి 26 (జర్న లిస్ట్ వార్త):**

రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద దివ్యాంగురాలు బ్రతుకుదెరువు కోసం పెట్టుకున్న పండ్ల దుకాణాన్ని దౌర్జన్యంగా ఖాళీ చేయించడం అమానుషమని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ మండిపడ్డారు. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలో బాధితురాలు తుంగ విజయలక్ష్మి కుటుంబానికి జరుగుతున్న అన్యాయంపై ఆయన గురువారం స్పందించారు. మర్లపాడు గ్రామానికి చెందిన దివ్యాంగురాలు తుంగ విజయలక్ష్మి, ఆమె భర్త లక్ష్మయ్య గత ఏడేళ్లుగా ప్రభుత్వ రహదారి పక్కన చిన్న పండ్ల దుకాణాన్ని ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే, ఆ షాపు పక్కనే ఉన్న ఇంటి యజమాని సదరు దుకాణాన్ని తొలగించాలని వారిపై దౌర్జన్యానికి దిగుతున్నారని, నిరుపేద కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని కేశవ గౌడ్ ఆరోపించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు తమకు జరుగుతున్న అన్యాయంపై పోలీసు అధికారులకు వినతిపత్రం అందించినప్పటికీ, వారు పట్టించుకోకపోవడం దౌర్భాగ్యమని విమర్శించారు. ఒక దివ్యాంగురాలి కుటుంబ పోషణకు అండగా ఉండాల్సింది పోయి, వారిని ఇబ్బంది పెట్టడం సరికాదని హితవు పలికారు. దివ్యాంగురాలి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలి. అధికారులు స్పందించని పక్షంలో, బాధితుల తరపున జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తాం. సదరు యజమానిపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఆధార్ పార్టీ అండగా ఉంటుంది.

కంటే కేశవ గౌడ్, ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

ఈ కార్యక్రమంలో ఆధార్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు కొమ్ము విజయకుమార్, బాధితులు తుంగ లక్ష్మయ్య, విజయలక్ష్మి, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరణించిన విద్యార్థుల తండ్రి కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక భరోసా

**రాయపర్తి/మార్చి 26 (జర్నలిస్ట్ వార్త):**

కష్టాల్లో ఉన్న విద్యార్థుల కుటుంబానికి అండగా నిలిచి రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఉపాధ్యాయ బృందం తమ మానవత్వాన్ని చాటుకుంది. మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన తాటికాయల రాజేష్ ఇటీవల అకాల మరణం చెందారు. రాజేష్ పిల్లలైన రితీష్ మరియు రియాశ్రీ స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులు.తమ విద్యార్థుల తండ్రి మరణంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రాజేష్ భార్య, పిల్లలను ఉపాధ్యాయ బృందం ఓదార్చారు. అనంతరం వారి తక్షణ అవసరాల నిమిత్తం ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు తమ వంతు సహాయంగా సేకరించిన 5,000 రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు.విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా ఉండటమే కాకుండా, వారి కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు సామాజిక బాధ్యతగా అండగా నిలవడం మా బాధ్యత. ఉపాధ్యాయ బృందం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, మురళి, నరేష్, వివేక్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్లకు కంటి చూపు ప్రాణాధారం





**: వైరా ఏసీపీ సారంగపాణి**

**తల్లాడ/మార్చి 26 (జర్నలిస్ట్ వార్త):**
వాహన చోదకులకు కంటి చూపు అత్యంత కీలకమని, చూపు స్పష్టంగా ఉన్నప్పుడే ప్రమాద రహిత ప్రయాణం సాధ్యమవుతుందని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ మూడవ విడత అవగాహన కార్యక్రమాన్ని గురువారం తల్లాడలో నిర్వహించారు. తల్లాడ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏసీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 110 మందికి పైగా ఆటో, లారీ, ట్రాక్టర్ కార్ల డ్రైవర్లకు నిపుణులైన వైద్యులతో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సూచనలు, సలహాలు అందించారు. హైవేపై వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లను ఆపి, రహదారి భద్రతా నియమాలపై ఏసీపీ స్వయంగా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచికలను సరిగ్గా గుర్తించాలంటే చూపు బాగుండాలని స్పష్టం చేశారు. వయసు పెరిగే కొద్దీ చూపు మందగించడం సహజమని, అయితే డ్రైవింగ్ వృత్తిలో ఉన్నవారు దీనిని అశ్రద్ధ చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చాలామంది డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. కంటి చూపు బాగుంటేనే రహదారిపై వాహనాన్ని సమర్థవంతంగా నియంత్రించగలరు. ప్రతి డ్రైవర్ సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా భద్రతా నియమాలు పాటించాలని సారంగపాణి, వైరా ఏసీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఇన్‌స్పెక్టర్ వెంకటప్రసాద్, తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ, పోలీస్ సిబ్బంది, వైద్య బృందం, పెద్ద సంఖ్యలో వాహన చోదకులు పాల్గొన్నారు



## భీమదేవరపల్లి, కొత్తకొండ గ్రామాల్లో జెడ్పీ సీఈవో పర్యటన



**భీమదేవరపల్లి/మార్చి26 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా పరిషత్ సీఈవో శేషాద్రి గురువారం భీమదేవరపల్లి మండల కేంద్రంతో పాటు కొత్తకొండ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తకొండ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ హౌసింగ్, వివోఏ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం భీమదేవరపల్లిలో నర్సరీ, చేపల చెరువు పనులను సందర్శించి పురోగతిని తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడి పనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వీరేశం, సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళపల్లిలో చిన్నారులపై
# వీధి కుక్కల దాడి
### ఇద్దరు చిన్నారులకు గాయాలు







**భీమదేవరపల్లి/మార్చి26 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మంగళపల్లిలో గురువారం వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ఇద్దరు చిన్నారులను కరిచిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కనకం విప్లవ్ (9), డప్పు కార్తీక్ (7)లను వీధి కుక్కలు అకస్మాత్తుగా దాడి చేసి కరిచాయి. గాయపడిన చిన్నారులను కుటుంబ సభ్యులు వెంటనే వంగర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.
ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితం ఇదే గ్రామంలో మరో బాలుడిని కూడా వీధి కుక్కలు కరిచిన ఘటన చోటుచేసుకుంది. వరుసగా జరుగుతున్న ఈ ఘటనలతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వీధి కుక్కల సంఖ్య పెరుగుతుండటంతో పిల్లలు బయటకు వెళ్లేందుకు కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది. వెంటనే చర్యలు తీసుకుని వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# జాబ్ మేళా సక్సెస్
### 22 మందికి ఉద్యోగ అవకాశాలు



**నర్సంపేట/మార్చి 26 (జర్నలిస్ట్ వార్త):**



గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉపాధి కలలను సాకారం చేస్తూ నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో గురువారం నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియలో వివిధ విభాగాలకు చెందిన 22 మంది విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాలో సుమారు 56 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వారికి నిర్వహించిన రాత పరీక్షలు, ముఖాముఖి నైపుణ్య పరీక్షల అనంతరం అర్హులైన 22 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లోని టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్, అకాడ్ పవర్ వంటి జాతీయ స్థాయి సంస్థలలో పని చేసే అవకాశం లభించిందని జీకే హ్యూమన్ రిసోర్స్ ప్రతినిధి టి. సందీప్ వెల్లడించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలు వాటంతట అవే వస్తాయని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్ సెల్ అధికారి ఎం.ఎం.కె. రహీముద్దీన్ మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మార్గదర్శకత్వంలో ప్రతి ఏటా ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కెరీర్ గైడెన్స్ సెషన్లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి గ్రామీణ నిరుద్యోగులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇటువంటి ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు ఒక వరం లాంటివి. తమ సొంత ప్రాంతంలోనే మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులను కలిసి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం మన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్. కమలాకర్, డాక్టర్ ఎం. సోమయ్య, డాక్టర్ ఎం. రాంబాబు, అధ్యాపక బృందం, విద్యార్థులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదన్నపేట రోడ్డుకు మహర్దశ
## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో అభివృద్ధి పనులు
### మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ వెల్లడి

**నర్సంపేట/మార్చి 26 (జర్నలిస్ట్ వార్త):**
నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో మాదన్నపేట రోడ్డు అభివృద్ధికి మోక్షం లభించిందని, త్వరలోనే ఈ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ తెలిపారు. గురువారం ఆమె స్థానిక కౌన్సిలర్లు, అధికారులతో కలిసి రోడ్డు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. మాదన్నపేట రోడ్డు వెడల్పు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని, దీనివల్ల మాదన్నపేట, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగుతాయని ఆమె పేర్కొన్నారు. గతంలో వర్షాకాలంలో ఈ రోడ్డుపై ఎదురయ్యే బురద, గుంతల సమస్యల నుండి ప్రజలకు శాశ్వత విముక్తి కలిగించడమే తమ లక్ష్యమని వివరించారు. నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం కృషి



చేస్తోందని, ఈ అభివృద్ధి ప్రస్థానంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పట్టణంలోని ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నాం. నాణ్యతతో కూడిన పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం



చేస్తామని పెండెం శ్రీలక్ష్మి రామానంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సలావుద్దీన్ అయూబ్ ఖాన్, శ్రీరామోజు రోజా రాణి, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలంలో
# ప్రాణాలు తీస్తున్న గుడుంబా.

**-అమ్మకాలపై ప్రశ్నించిన విలేకరిపై దాడికి యత్నం. -గ్రామాల్లో పెరుగుతున్న గుడుంబా దుకాణాలు.**
**-అధికారుల పర్యవేక్షణ కరువు. -ప్రజల పాలిట శాపంగామారుతున్న గుడుంబా.**

**బయ్యారం/,మార్చి 26.(జర్నలిస్ట్ వార్త)**
పల్లెల్లో గుడుంబా గుప్పుమంటోంది. మారుమూల గ్రామాలు,గిరిజన తండాల్లో గుట్టుచప్పుడు కాకుండా సారా తయారు చేస్తున్నారు. అబ్కారీ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పల్లెల్లో నాటు సారా ఏరులై పారుతోంది. బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గుడుంబా అమ్మకాలు చెయ్యొద్దంటూ ప్రశ్నించిన విలేఖరిపై దాడి చెయ్యడానికి ప్రయత్నించిన గుడుంబా వ్యాపారులు. కొత్తపేట గ్రామంలో చిన్న చిన్న షాపుల్లో నాటు సారా అమ్మకాలను కొందరు తమ ప్రవృత్తిగా కొనసాగిస్తున్నారు. పూరి గుడిసెల్లో బట్టీలను పెట్టి దొంగచాటుగా నాటు సారాను కాస్తుంటారు. సారాను ప్లాస్టిక్ ప్యాకెట్లలో నింపి గ్రామ సరిహద్దుల్లో ఇటుక బట్టీల కూలీలకు విక్రయాలు సాగిస్తున్నారు.




### మద్యం అధిక ధరలతో..

మద్యం ధరలు అధికంగా ఉండడంతో పేదలు గుడుంబా వైపు మొగ్గుచూపుతున్నారు. ఒక్కోసారా ప్యాకెట్టు తక్కువ ధరకే లభిస్తుండటంతో ధరలు అధికంగా ఉన్న మద్యాన్ని కొనలేక కూలీ పనులు చేసుకునే వారు సారాకు బానిసలవుతున్నారు. తక్కువ ధరకు దొరుకుతుందని హానికర పదార్థాలతో తయారు చేస్తున్న విషయం గమనించక నాటు సారాను తాగుతు పేద ప్రజలు తమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

### ముందు కిరాణం..వెనుక అమ్మకాలు..

మండలంలో మారుమూల అటవీ ప్రాంత గ్రామాల్లోని కిరాణా దుకాణాలు మత్తును ఎక్కించే కేంద్రాలుగా మారుతున్నాయి. ముందు కిరాణం వస్తువులు విక్రయిస్తుండగా..వెనుక గుడుంబా,మద్యం అమ్ముతున్నారు. 180 ఎం ఎల్ గుడుంబా బాటిల్ రూ. 30 చొప్పున లభిస్తుండడంతో వృద్ధులు,యువకులు సైతం దీనికి అలవాటు పడుతున్నారు. తక్కువ ధరకు దొరుకుతుండటంతో.. ఎక్కువగా తాగుతున్నారు. కొత్తపేట, నామాలపాడు ప్రాంతాల్లో ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు సైతం దీనికి బానిసలుగా మారుతున్నారు.

### దాడులకు దూరంగా ఎక్సైజ్ అధికారులు.

గుడుంబా నిర్మూలనకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నప్పటికీ...నిత్యం తనిఖీ చెయ్యాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం దాడులకు దూరంగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

